తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం 18 అక్టోబర్ 2025
పేజీలు : 8




## పోటీ పరీక్షలకు పోటీపడే విధంగా బోధన ఉండాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో పోటీ పరీక్షలకు పోటీపడే విధంగా బోధన ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లాలోని మండల విద్యాధికారులు, హెడ్ మాస్టర్లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తో విద్యాశాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24 నుండి జరుగు సమ్మేటివ్ ఎగ్జామ్స్ మీద దృష్టి పెట్టి విద్యార్థులు ఎలా ప్రిపేర్ కావాలో అవగాహన కల్పించాలని అన్నారు. అవసరమైతే అదనపు తరగతులు తీసుకోని విద్యార్థులను చదివించాలని , వార్షిక పరీక్షలకు ఇంకా నాలుగు నెలల సమయం ఉన్నందున ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వెనుకబడిన విద్యార్థుల మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు 70 శాతానికి తగ్గకూడదని చెప్పారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు ఏ విధంగా కోచింగ్ ఇస్తారో ఆ విధంగా, ఇప్పుడున్న టెక్నాలజీ పరంగా చదువు చెప్పాలని, అవసరం అయితే ఉదయం, సాయంత్రం ప్రత్యేక క్లాసులు తీసుకొని బోధించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు పనిపై ఫోకస్ చేసుకొని ఆ పని పూర్తి అయ్యేంతవరకు విశ్రమించరాదని అన్నారు. ఎంఈఓలు మండల స్థాయిలో సమీక్షా సమావేశం నిర్వహించి ఏఏ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉంటుందో, చదువులో వెనుకబడి ఉన్నారో అట్టి పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని క్వాలిటీ మెథడ్ మీద ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని అన్నారు. ఫీడ్ బ్యాక్ మీద యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని తెలిపారు. రేపటి క్లాసుల మీద ఈరోజు సాయంత్రం రివ్యూ ఉండాలని పఠనోత్సవం, లేఖనోత్సవం విధిగా పాఠశాలలో అమలుపరచాలని పేర్కొన్నారు. బాల సాహిత్యాన్ని కూడా పిల్లలకు బోధించాలని వ్రాయటం, చదవడం ప్రతి విద్యార్థికి రావాలని తెలిపారు. దీనికి ప్రతి రోజు ఒక పేజీ చూసి రాయటం నేర్పించాలని, ఇంగ్లీషులో పదాలు వ్రాయించాలని అన్నారు. ప్రతి విద్యార్థికి హోంవర్క్ ఇవ్వాలని కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు వారి పరిధిలో గల పాఠశాలను తనిఖీ చేయాలని అన్నారు. నవంబర్ 1 నుంచి నవంబర్ 15 వరకు కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు తమ పరిధిలోకి అన్ని పాఠశాల తనిఖీ చేసి

మిగతా 10లో

## 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ

### నాగిరెడ్డి పల్లి లో ధాన్యం కొనుగోలు (ఐకెపి) కేంద్రంను ప్రారంభించిన భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం కుమార్ రెడ్డి



**భువనగిరి అక్టోబర్ 17 (జనంసాక్షి)** భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి గ్రామంలో భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకెపి) ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరిస్తుందని సకాలం లో ధాన్యం కొనుగోలు చేస్తుందని. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారి ,మండలం వ్యవసాయఅధికారి ప్రియాంక ,ఆర్ డి ఓ.ఎం ఆర్ ఓ, మానిటరింగ్ ఆఫీసర్, సంఘ సీఈఓ సిబ్బంది మరియు మార్కెట్ ఛైర్మన్ రేఖ బాబురావు, పంచాయతీ కార్యదర్శి పద్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పశ్చిమట్ల శివ రాజ్,రాష్ట్ర నాయకులు రావి సురేష్ రెడ్డి, మండలం పార్టీ ఉపాధ్యక్షులు చుక్క స్వామి, గాదె కరుణాకర్, మందడి సురేష్ రెడ్డి, సుక్క అశోక్, వి బి కె బోయ కళమ్మ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత

### మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి అన్నారు. పట్టణ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక 21వ వార్డులో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో

మిగతా 10లో



## ఘనంగా ఎంఆర్ రవిందర్ జన్మదిన వేడుకలు

**భువనగిరి అక్టోబర్ 17(జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జేఏవో ఎంఆర్ రవీందర్ జన్మదిన వేడుకలు ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల జిల్లా నాయకుల ఆధ్వర్యంలోఘనంగా జరిగాయి. డివిజన్ కార్యాలయం ప్రాంగణంలో పూలమాలవేసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు భువనగిరి డిఈ సంగం వెంకటేశ్వర్లు, పలునాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బొట్ల రాజేశ్వర్,ఎల్ దుర్గయ్య, ఏడిఈ ఆనంద్ రెడ్డి,ఏ ఈ సాయి కృష్ణ, కమర్షియల్ ఏ ఈ సదయ్య, సబ్ ఇంజనీర్ రవీందర్, జే ఏ ఓ మల్లేశం, జిల్లా నాయకులు శ్రీకాంత్, నరేష్, సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో బంగారు పతకాలు సాధించిన ఎస్ ఆర్ డి జి విద్యార్థులు

**మిర్యాలగూడ, అక్టోబర్ 17,( జనంసాక్షి)** పట్టణంలోని ఎస్ ఆర్ డిజి స్కూల్ కు చెందిన విద్యార్థులు షేక్ పంజ్రా,షేక్ హాజిబాబా లు కరాటే లో అత్యుత్తమ ప్రతిభ చూపి గోల్డ్ మెడల్ సాధించారు. శుక్రవారం వారిని పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఇటీవల హైదరాబాద్ లోని శంకర్ పల్లి లో జరిగిన మొదటి సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో రెండు విభాగాలలో విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. కోచ్ మధు, విద్యార్థులను పాఠశాల జోనల్ ఇంచార్జ్ స్నేహ లత, ప్రిన్సిపాల్ జానీ లు అభినందించారు ముందు ముందు మరిన్ని పతకాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



## చౌటుప్పల్ లో దొంగల హల్చల్

### నగదు,బంగారం,వెండి అపహరణ

**చౌటుప్పల్ అక్టోబర్ 17 (జనంసాక్షి)** మున్సిపాలిటీ పరిధిలోని అంజనా సాయి వెంచర్లో నివాసముంటున్న డొప్ప నరేష్ అనే వ్యక్తి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ఇంటి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించిన దుండగులు సుమారు 8 గ్రాముల బంగారం, ఎనిమిదిన్నర తులాల వెండితో పాటు కొంత నగదును అపహరించినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న కొండూరు వాసి, ప్రస్తుతం అంజనా సాయి వెంచర్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వెనుక ఉన్న చికూరి శ్రీనివాస్ ఇంటి గ్రౌండ్ ఫ్లోర్లో తన భార్య, పిల్లలతో కలిసి అద్దెకు ఉంటున్న డొప్ప నరేష్ కుటుంబం అక్టోబర్ 16వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి పుట్టపాక గ్రామానికి వెళ్లారు. మరుసటి రోజు శుక్రవారం తెల్లవారుజామున సుమారు 1:30 గంటల సమయంలో వారు ఇంటికి తిరిగి రాగా, ఇంటి ప్రధాన తాళం పగలగొట్టి ఉండటాన్ని గమనించారు. లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో బట్టలు చిందరవందరగా పడి ఉండి, బీరువా తాళాలు కూడా పగలగొట్టి ఉండటాన్ని గుర్తించారు. బీరువాలో ఉంచిన 8 గ్రాముల బంగారం, ఎనిమిదిన్నర తులాల వెండి ఆభరణాలు, కొంత నగదు కనిపించకుండా పోయినట్లు నరేష్ నిర్ధారించుకున్నారు. బాధితుడు డొప్ప నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదగిరి తెలిపారు.



# వికాస తరంగిణి సేవలు అభినందనీయం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
వికాస తరంగిణి సేవలు అభినందనీయమని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు.దీపావళి రోజున శ్రీచినజీయర్ స్వామి వారి పుట్టినరోజును పురస్కరించుకొని సూర్యాపేట వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే బీదలకు నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంకు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.గత 15 సంవత్సరాలుగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో వికాస తరంగిణి జిల్లా బాధ్యులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యుల నిర్వహణలో వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో వందలాది మంది బీదలకు నూతన వస్త్రాలు అందించడం ఆనందకరం అన్నారు.గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వికాస తరంగిణి శాఖ వారికి తన సపోర్ట్ ఉంటుందని,వారి ఆధ్వర్యంలో బీదలకు ఒక మంచి మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి వారి దేవాలయం ప్రధాన అర్చకులు మురళీధరాచార్యులు, ఊర గాయత్రి, డాక్టర్ ప్రశాంతి, వికాస తరంగిణి భక్తులు బజ్జూరి కృష్ణయ్య, గజ్జల రవీందర్, మంజుల, జ్ఞానకుమారి,అరుణ, పద్మ, సుభాషిని,కవిత,ఉమా, జ్యోతి, శోభ, వల్లీకుమారి, సుమాల, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలి

**సంస్థాన్ నారాయణపురం. అక్టోబర్ 17. (జనంసాక్షి)**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు కళ్యాణి లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ఎలాంటి ప్రోటోకాల్ లేకుండా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో చెక్కులను పంపిణీ చేయించడం రాజ్యాంగ విరుద్ధమని సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్అన్నారు. సంస్థాన్ నారాయణపురం తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులను కోరారు.





## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన డా. ర్యాకల శ్రీనివాస్

**భువనగిరి,అక్టోబర్ 17 (జనంసాక్షి)**
భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన గంజి శ్రీశైలం, ఓరుగంటి లక్ష్మీనర్సయ్య మరియు పేద ముస్లీం మైనారిటీ మహిళా యం.డి యాకుబ్ బీ అనార్యోంతో ఇటీవల మృతిచెందగా పలు మృతుల కుటుంబాలను పరామర్శించి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాటా ్లడుతూ భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుల కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, మైనారిటీ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపురం గ్రామంలో పిఎసిఎస్ సెంటర్ ను ప్రారంభించిన భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం కుమార్ రెడ్డి



**భువనగిరి,అక్టోబర్ 17 (జనంసాక్షి)**
భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిఎసిఎస్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరిస్తుందని సకాలంలో ధాన్యం కొనుగోలు చేస్తుందని ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతుందని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ మహేందర్ నాయక్ , డిఏఓ,ఏంఏఓ,ఆర్డిఓ,ఎం ఆర్ ఓ,, మానిటరింగ్ ఆఫీసర్, సంఘ సీఈఓ సిబ్బంది మరియు మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు ఇతర నాయకులు రైతులు పాల్గొనడం జరిగింది..



## సిజెఐ గవాయ్ పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

✧ నిరసన వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్

✧ డి టి కి వినతిపత్రం అందజేత



**బూర్గంపహాడ్ అక్టోబర్ 17 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సిజెఐ బి.ఆర్ గవాయ్ మీద అక్టోబర్ ఏడో తారీఖు జరిగిన దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకత్వంలో నల్లజెండాలతో నిరసన తెలియజేసి, అనంతరం డిప్యూటీ తాసిల్దారు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైందని ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే పరిగణించాలని, ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని, అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారన్నారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని ఆరోపించారు. అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి రావులపల్లి ఈశ్వరయ్య, సోంపాక హబ్బులు, వెంకన్న, ఎం.ఈ ఎఫ్ నాయకులు మిరియాల నరసింహారావు, చెక్క వెంకటేష్, బీసీ సంఘం మండల నాయకులు దాసరి సాంబ, మిర్యాల దుర్గాప్రసాద్, ఇనపనూరు గోపి, వడ్లకొండ పున్నం, తోకల లక్ష్మయ్య, చెక్క వెంకటమ్మ, కాకటి విజయమ్మ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు 42 రిజర్వేషన్ బిల్లు ఖచ్చితంగా అమలుకావాలి : శెట్టి



**ఖమ్మం,అక్టోబర్ 17 (జనం సాక్షి)**
ఖమ్మం రాపర్తి నగర్ రాపర్తి శరత్ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన మున్నూరు కాపు పటేల్స్ సమావేశం నందు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన బిసి రిజర్వేషన్ బిల్లు ఆమ్మెదయ్యోగ్యమనది దీన్ని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించి సుప్రీంకోర్టులో రిజర్వేషన్ లు బిసిలకు లేవు అనడాన్ని తీవ్రంగా ఖండించిన మున్నూరు కాపు జిల్లా పటేల్స్, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిసిలకు రాజకీయంగా అండగా వుండే నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమ్మెదం చేసిందని ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వం త్రిప్పి కొట్టి మన బిసిలను రాజకీయంగా ఎదగనివ్వకుండా అడ్డుకున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిసిలందరు ఏకమయ్యి పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు..ఆ పిలుపులో భాగంగా అన్ని మండల జిల్లా కేంద్రాలలో రేపు జరగబోయే బందుకు మున్నూరు కాపు పటేల్స్ అందరు ఏకమయ్యి కదలాలని పిలుపునిచ్చారు.. నిన్న జరిగిన రాష్ట్ర ప్రభుత్వ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ తో పాటు మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పిలుపు మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ల అమలుకై దశలవారీగా ఆందోళనలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాపర్తి శరత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్స్ నాయకులు కనిశెట్టి నర్సయ్య, స్థానిక కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ, సి హెచ్ విప్లవ్ కుమార్, జివివిఎల్ నరసింహారావు,జి శ్రీనివాసరావు, కాసిన్ని శ్రీనివాసరావు మరియు కోనేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై అక్రమ కేసులను ఖండిస్తూ దేవరకొండలో భారీ నిరసన

✧పత్రికా స్వేచ్ఛను హరించవద్దు జర్నలిస్ట్, కుల, విద్యార్థి సంఘాల డిమాండ్

✧జర్నలిస్టులపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమే: కుల సంఘాలు



**దేవరకొండ అక్టోబర్ 17 (జనంసాక్షి):** నకిలీ మద్యంపై వార్తలు ప్రచురించడం సాక్షి మీడియాపై, ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం,విచారణ పేరుతో నిర్బంధ కాండకు పాల్ప డటాన్ని ఖండిస్తూ దేవరకొండలో శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జరిగింది. ?దేవరకొండ జర్నలిస్ట్ సంఘాలు, వివిధ కుల సంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ధర్నా నిర్వహించారు. ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పత్రికా స్వేచ్ఛను హరించడం సరికాదని వారు తీవ్రంగా మండిపడ్డారు.జర్నలిస్టులపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమే అని అన్నారు.

**రాజకీయ కక్ష సాధింపు చర్యలు**
జర్నలిస్ట్ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగానే సాక్షి ఎడిటర్‌పై తప్పుడు కేసులు పెడుతోందని ఆరోపించారు. ఒక పత్రిక ఎడిటర్‌ను లక్ష్యంగా చేసుకుని కేవలం వార్తలు రాసి నందుకు ఇలా వేధించడం ప్రజాస్వామ్యానికే పెను ప్రమాదమని వారు పేర్కొ న్నారు. “నిజాలు నిర్భయంగా రాసే పత్రికల గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదని”, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచే సాక్షి పత్రికపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని లేని పక్షంలో తీవ్రస్థాయిలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

**విద్యార్థి సంఘాల మద్దతు:**
ఈ నిరసనలో పాల్గొన్న విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ భావ ప్రకటనా స్వేచ్ఛను, పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేశారు. మీడియాను అణచివేయాలని చూస్తే భవిష్యత్తులో ఉద్యమాలు తీవ్ర రూపం దాల్చుతాయని హెచ్చరించారు.




## బీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదు..

### సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**పినపాక, అక్టోబర్ 17(జనంసాక్షి):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మండిపడ్డారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. నేడు నిర్వహించే బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లుగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, సిపిఎం మండల కమిటీ సభ్యులు రమేష్, వందలాది మంది సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## బందుకు పిలుపునిచ్చిన అఖిలపక్షం

**మునుగోడు అక్టోబర్ 17(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని ఈనెల 18వ తారీఖున అఖిలపక్ష నేతలు బందుకు పిలుపునిచ్చారు. మునుగోడు మండల కేంద్రం స్థానిక మణికంఠ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్ని పార్టీల నేతలు,తెలంగాణ రాష్ట్ర అఖిలపక్ష బీసీ సంఘాల నాయకుల ఆదేశాల మేరకు పలు పార్టీల బీసీ సంఘాల నాయకులు, పలు పార్టీల నేతలు,ఒక్కతాటిపై సమావేశమై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 18 వ తారీకు శనివారం రోజున బందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నేతలు,పలు బీసీ సంఘాల నాయకులు,పలు పార్టీల కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో దీపావళి సంబురాలు

### వెలుగుల పండుగ దీపావళి ని ముందుగానే తీసుకొచ్చిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు








**ఖమ్మం అక్టోబర్ 17, (జనంసాక్షి):**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా దీపావళి సంబురాలను ఆనందోత్స వాలతో నిర్వహించారు. తొలుత పాఠశాల చిన్నా రులు లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం విద్యార్థులు పర్యా వరణ అనుకూల బాణా సంచాలను కాల్చి వేడుకలు నిర్వహించారు. పాఠశాల చిన్నారులం తా బాణా సంచాల వెలుగులలో ఉత్సాహంగా గడిపారు. పాఠశాలలో ప్రమిదలను వెలిగిం చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ దీపావళి సంబురాలను పర్యావరణ అనుకూలంగా జరుపు కోవాలని తెలిపారు. బాణాసంచా కాల్చేటప్పుడు తల్లి దండ్రులు తప్పనిసరిగా తమ పిల్లల పక్కనే ఉండి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ పర్య వరణాన్ని పరిరక్షించే విధంగా జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ దీపావళి అందరి ఇళ్లలో వెలుగులు తీసుకొని రావాలని ఆకాంశించారు. సంస్కృతి, సంప్రదా యాలని భావితరాలకి అందిం చటంలో స్మార్ట్ కిడ్జ్ ఎప్పుడు ముందు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## తెలంగాణాలో జరిగే బీసీ బందుకు తెలుగుదేశం సంఘీభావం - కట్రం స్వామి దొర

**అశ్వరావుపేట అక్టోబర్ 17,(జనంసాక్షి):**
తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే బీసీ రిజర్వేషన్లలో బీసీ లకు జరిగిన 42 % రిజర్వేషన్ పై హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. దానిలో భాగంగా తెలంగాణలో బీసీ సామాజిక వర్గంనీకి 42 శాతం ఇస్తామని గత ఎలక్షన్ లో బీసీలను కాంగ్రెస్ కి అనుకూలంగా ఓట్లు వేయించుకొని నేడు సరైనటువంటి మార్గదర్శకాలు లేకుండా బీసీలకు అన్యాయం చేస్తుంది. కావున ఈ బంద్ కు తెలుగుదేశం పార్టీ తరపున పూర్తి మద్ధతు ఉంటుందని నియోజకవర్గ ఇంచార్జ్ కట్రం స్వామి దొర తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐదు మండల అధ్యక్షులు కార్యదర్శులు రాష్ట్ర బంద్ కు పూర్తిగా మద్దతిస్తున్నామని తెలుగుదేశం పార్టీ బీసీలకు ఎప్పుడు అండగానే ఉంటుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కట్రం స్వామి దొర అన్నారు.



## దుకాణాల్లో నిషేధిత గంజాయి అమ్మితే చర్యలు తప్పవు

### ఈ బయ్యారం ఎస్ఐ సురేష్

**పినపాక, అక్టోబర్ 17 (జనంసాక్షి):**



ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గుట్కా, గంజాయి అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఈ.బయ్యారం ఎస్సై సురేష్ అన్నారు. శు క్రవారం సాయంత్రం పినపాక మండల కేంద్రంతో పాటు ఈ బయ్యారం, సీతంపేట, జానంపేట ,పలు గ్రామాల్లో కిరాణ షాప్ లు, పాన్డబ్బాలలో పోలీస్ సిబ్బందితో కలిసి ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ వెంకటేశ్వరరావు ఆదేశానుసారం ఈ తనిఖీలు చేపట్టామని తెలిపారు. చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాక్షి ఎడిటర్ పై అక్రమ వేధింపులకు నిరసనగా ధర్నా ర్యాలీ

**అశ్వరావుపేట అక్టోబర్ 17,(జనంసాక్షి):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సాక్షి మీడియాపై పెడుతున్న అక్రమ కేసుల పరంపర తారాస్థాయికి చేరింది. సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై కుట్రపూరితంగా వ్యవహరిస్తూ నాలుగు రోజులుగా ఆంధ్రా పోలీసులు ఎడిటర్ పై చేస్తున్న నిర్బంధఖాండను ఖండిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో బి ఆర్ యస్ నేతలు, బీసీ జె ఏ సి నాయకులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నిరసన ధర్నా చేపట్టారు. స్థానిక వివేకానంద కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు. అనంతరం తెలంగాణా తల్లి విగ్రహానికి,మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి పత్రికా స్వేచ్ఛని హరిస్తున్న నాయుడు సర్కారును డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. పత్రికా స్వేచ్ఛని హరించడం సిగ్గు సిగ్గు అంటూ పలు రాజకీయ పార్టీల నేతలు జర్నలిస్టులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఉద్దేశపూర్వకంగానే సాక్షిపై విషం కకుతున్న చంద్రబాబు ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఉద్యమం తీవ్ర తరమవుతుందని హెచ్చరించారు.

# ఏరుగట్ల డబల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం చేస్తా : కలెక్టర్

○బిజెపి ప్రతినిధులతో బాధితులు కలెక్టర్ కు ఫిర్యాదు ○బాధితులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి
○సమగ్ర విచారణ జరిపించాలి ○అర్హులకు ఇళ్ళు కేటాయించాలి

**పెనుబల్లి, అక్టోబర్ 17(జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామపంచాయతీ డబల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం చేస్తానని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బాధితులకు బిజెపి ప్రతినిధులకు హామీ ఇచ్చారు. పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలో డబల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న అక్రమాలను శుక్రవారంఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి, జాయింట్ కలెక్టర్ పీ.శ్రీనివాస రెడ్డి కి ఏరు గట్ల బాధితులను తీసుకొని వెళ్లి సమస్యను వివరించి ఫిర్యాదులు అందజేసిన బి జె పి ప్రతినిధులు, ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాపార్టీ అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రామలింగేశ్వర రావు, ఈవి రమేశ్ ఎరుగట్లలో డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను వివరించారు, సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్, ఎవరైతే డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం స్థలాలను ఇచ్చారో



ఆ 15 మందికి మొదటి ప్రాధాన్యతగా డబల్ బెడ్ రూమ్ కేటాయిస్తామని, మిగిలిన ఇళ్లు కూడా అర్హులకే అందజేస్తామని,జిల్లాలో ఎక్కడైనా అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించినట్లయితే, తక్షణమే రద్దుచేసి అర్హులకు కేటాయిస్తానని కలెక్టర్ హామీఇచ్చారు,అలాగే ఏరుగట్ల గ్రామస్తులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది, ఫిర్యాదుదారులలో జిల్లా, మండల అధ్యక్షులు బొర్రా నరసింహ రావు, పెరమళ్ళ విజయరాజు,జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ణి వీరంరాజు, సుదర్శన్ మిశ్రా, జిల్లా నాయకులు పడిగల మధుసూదన్ రావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, మట్ట ప్రసాద్, పర్సా రాంబాబు,సత్యనారాయణ రెడ్డి, ఏరుగట్ల బాధితులు ఉన్నారు.

# పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## పత్తి వరి పంటలను పరిశీలించిన : సిపిఎం నాయకులు



**కల్లూరు అక్టోబర్17(జనం సాక్షి)**

కల్లూరు మండలం పెద్ద కోరుకొండి ,చెన్నూరు గ్రామాల్లో రైతులు సాగుచేసిన పత్తి, వరి పంట పొలాలను సిపిఎం జిల్లా నాయకులు మాదినేని రమేష్ ఆధ్వర్యంలో పలువురు రైతులు పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు .ఈ సందర్భంగా మాదినేని రమేష్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోఈ ఏడాది 5 లక్షల ఎకరాల విస్తీర్ణం లో పంటలు సాగయ్యాయని, దీనిలో రెండున్నర లక్షల ఎకరాల వరి ,1,80,000 ఎకరాలు పత్తి, 40 వేల ఎకరాల్లో మిర్చి, 40 వేల ఎకరాలలో మొక్కజొన్న, 18000 ఎకరాల్లో పెసర పంటలు సాగు చేశారని వివరించారు ఈ పంటలన్నీ కూడా అధిక వర్షాల వల్ల దెబ్బతిన్నాయని పత్తి చేలు ఎర్రబారి పోవడం వల్ల దిగుబడి లేక రైతులు తీవ్రంగా ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలలో చిక్కుకున్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 ,24 తేదీల్లో తాసిల్దార్ కార్యాలయం ముందు రైతులకు మద్దతుగా ధర్నాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు ..ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వం రావు, సీనియర్ నాయకులు తాత భాస్కర రావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు సభ్యులు తన్నీరు కృష్ణార్జున రావు, మండల కమిటీ సభ్యులు సామినేని హనుమంతరావు, ముదిగొండ అంజయ్య రైతులు మోహన రెడ్డి, హుస్సేన్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరు గ్రామ సమాఖ్య ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం డాక్టర్ మట్టా దయానంద్ ను కలిసిన రైతులు

**కల్లూరు అక్టోబర్ 17(జనంసాక్షి)..**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామ సమీపానగల శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం (శివాలయం) ఆవరణలో కల్లూరు గ్రామ గ్రామ సమైక్యల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ను పలువురు రైతులు శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా స్పందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ "మట్టా దయానంద్ విజయ్" సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తక్షణమే ధాన్యం కొనుగోలు సెంటర్ ను ఐకెపి ఆధ్వర్యంలో కల్లూరు కు కేటాయించి గ్రామ సమాఖ్యల ద్వారా ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాశ్మీర్ మహదేవ క్షేత్రం ధర్మకర్త ఎనుముల రాము యాదవ్, రైతులు గుండ్ల రవీంద్ర, దామల రాజు, షేక్ తురాబ్ అలీ, ఉస్మాన్, కుసునూరు బాల నాగేశ్వరరావు, జంగం నరసింహా రావు, కుంచాల గురవయ్య, కుంచాల వీరయ్య, బొడ్డు పిచ్చయ్య, బొడ్డు తిరుపతిరావు, బొల్లం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన

**కనగల్, అక్టోబర్ 17 (జనంసాక్షి)**



ఈనెల 13 నుంచి 17 వరకు జరిగే సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా కనగల్లు ప్రాథమిక వైద్య ఆరోగ్య డాక్టర్లచే మండలంలోని ప్రభుత్వ గురుకులాలు, కస్తూర్బా, మోడల్ స్కూల్ పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులకు గుండెపోటు కు గురైన వ్యక్తికి ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తల ( సిపిఆర్) పై శుక్రవారంఅవగాహన కల్పించారు. వివిధ పాఠశాలలో వైద్య సిబ్బంది పాల్గొని విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ గాదరి రామకృష్ణ, ఎంపీడీవో కే సుమలత, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శి లు,ఆశా వర్కర్లు, ఉన్నారు.



## బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం

**రామన్నపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):**

బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించే రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు... బీసీల వెనుకబడిన వర్గాలకు 42% రిజర్వేషన్ల సాధన కోసం జరుగుతున్న బంధు కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో రామన్నపేట మండలంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బీసీ జేఏసీ తో కలిసి రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు బద్దుల రమేష్ సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీధర్ పాల్గొన్నారు.

## దేవరకొండ సందీప్ సేవలు అభినందనీయం



**తిరుమలగిరి (సాగర్) అక్టోబర్ 17 ,(జనంసాక్షి):**

సామాజిక కార్యకర్త దేవరకొండ సందీప్ సేవలు అభినందనీయమని రంగుండ్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి అన్నారు. రంగుండ్ల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త దేవరకొండ సందీప్ శుక్రవారం రంగుండ్ల ప్రభుత్వ పాఠశాలలోని నాలుగవ తరగతి విద్యార్థులకు గురుకుల పుస్తకాలను , పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి , గురుకుల లో సీట్లు సాధించి తల్లి దండ్రులకు ,పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు . సందీప్ నిత్యం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజానికి మేలు చేస్తున్నాడని అభినందించాడు. మును ముందు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగించాలని , ఆయనను అభినందించారు .కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, చైతన్య ,రజిత ,రాజేష్ ,వెంకటరమణ ,శంకర్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

## డాక్టర్ నరేష్ మామిడి




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

ప్రస్తుత పరిస్థితులలో కార్డియో పల్మనరీ రెససికేషన్ సీపీఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వెన్నెల హాస్పిటల్ జనరల్ అండ్ ఛాతీ వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ మామిడి అన్నారు. సీపీఆర్ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీసాయి సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మామిడి మాట్లాడుతూ గుండె ఆగిపోవడం లేదా శ్వాస ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణకు అత్యంత కీలకమైన పద్ధతి సీపీఆర్ అన్నారు.అకస్మాత్తుగా హార్ట్ స్ట్రోక్ వచ్చిన వ్యక్తులకు సిపిఆర్ చేయటం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చుని అన్నారు.గుండెపోటు వచ్చిన రోగికి మొదటి కొన్ని నిమిషాల్లోనే సీపీఆర్ చేయడం ద్వారా జీవించే అవకాశాలు రెట్టింపు అవుతాయన్నారు.ఇటీవల వయసుతో సంబంధం లేకుండా హార్ట్ స్ట్రోక్ లు సంభవిస్తున్నాయని తెలిపారు. సీపీఆర్ చేసే విధానం గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్దన్ రెడ్డి, డైరెక్టర్ దిర్శనపు అనిల్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, వెన్నెల హాస్పిటల్ డైరెక్టర్లు బయ్య నారాయణ,బయ్య దయాకర్, సిబ్బంది నాగరాజు, రియాజ్, రమ్య, మాధురి, సాయి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన పోస్టర్ ను ఆవిష్కరించిన ఎస్సై

### నిర్వాహకులకు అభినందనలు తెలిపిన బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న

**బోనకల్, అక్టోబర్ 17(జనంసాక్షి) :**



మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ పక్కన కటకం శ్రీనివాసరావు కాంప్లెక్స్ దగ్గర పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యం లో శనివారం 18వ తేదీన స్థానిక మండల కేంద్రం నందు తలసేమియా చిన్నారుల కొరకు ఏర్పాటు చేస్తున్న రక్త దాన శిబిరం ను విజయవంతం చేయాలని, తలసేమియా వ్యాధి తో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో సుమారు నాలుగు వందల మందికి పైగా చిన్నారులు తలసేమియా వ్యాధి తో హబాధపడుతున్నారని ప్రతి ఒక్కరూ పాల్గొని మానవతా దృక్పథం తో రక్త దానం చేయాలని, మండలంలో యువత ఇలాంటి కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొని నలుగురి ప్రాణాలు కాపాడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఆశ్రయ సేవా సొసైటీ జనరల్ సెక్రటరీ తగరం రమేష్, సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

## కేటీఎస్‌లో ముందస్తు దీపావళి వేడుకలు



దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ సిమర్ల రాజ్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు క్రాకర్స్, మిఠాయిలు పంచిపెట్టారు. దేశమంతట ఈ పండుగను జరుపు కోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థులకు పండుగ గురించి తెలవడానికి ప్రతి సంవత్సరం ముందస్తు వేడుకలు జరుపు తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ మొహమ్మద్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనం సాక్షి , దేవరకొండ

# పారదర్శకంగా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలి: తహసిల్దార్ బి పద్మ

కనగల్, అక్టోబర్ 17 (జనంసాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర అందజేయడానికి ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పారదర్శకంగా నిర్వహించాలని తహసిల్దార్ బి పద్మ కోరారు. డి ఆర్ డి ఏ (ఐకెపి) మహిళా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని పగిడిమర్రి, ఏమి రెడ్డిగూడెం గ్రామాలలో రైతులతో కలిసి ఆమె కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పద్మ మాట్లాడుతూ కేంద్రాల వద్దకు తెచ్చిన ధాన్యం రైతుల వివరాలను రిజిస్టర్లు సీరియల్ ప్రకారం వ్రాయాలని సూచించారు. అధికారులు పేర్కొన్న నిబంధనలను నిర్వాహకులు పాటించి రైతులకు కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడా లన్నారు. ప్రతి క్వింటాకు హమాలి చార్జి 45 రూపాయల కటే ఎక్కువగా రైతుల వద్ద నుంచి వసూలు చేయరాదని తెలిపారు. కేంద్రాల వద్ద విశాలమైన స్థలం లేనందున రైతులు సమస్యను గమనించి తమ ధాన్యాన్ని పొలాల వద్ద నే ఆర బెట్టుకొని తేమ, మట్టి , చెత్తలేని నాణ్యమైన శుద్ధి



చేసిన ధాన్యం ను కేంద్రంవద్దకు తెచ్చి మద్దతు ధర రైతులు పొందాలని తెలియజేశారు. తూకం వేసిన ధాన్యంను బస్తాలుకుట్టే సమయంలో మిగులు ధాన్యాన్ని పట్టాలలో ఉన్నట్లయితే అట్టి ధాన్యాన్ని తిరిగి ఎగుమతి చేసే లారీలలోని భద్ర పరచాలని ఒకవేళ ధాన్యాన్ని వెయ్యని పక్షంలో అ లారీ లో మిల్లర్ల వద్ద తరుగు వస్తే నిర్వాహకులే బాధ్యత వహించాలి తప్ప రైతుల నుంచి ఎలాంటి అదనపు వడ్లను కానీ, డబ్బులను కానీ వసూలు చేయరాదని నిర్వాకులకు సూచన చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఐకెపి అధికారులు చొరవ చూపాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే సుమలత, ఏపీఎం దాసరి పై సే శ్వరరావు, సిసి పి ఇద్దయ్య, ఏఈఓ మౌనిక, మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, ఏమి రెడ్డి నరసింహారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ మాజీ సర్పంచ్ గోలి జగాల్ రెడ్డి, రైతులు కేశవరెడ్డి, కృష్ణారెడ్డి, నాగరాజు, భూపాల్ రెడ్డి, సత్తయ్య, వి బి కే రజిత, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు .

# రాష్ట్ర బందును విజయవంతం చేయాలి

కనగల్, అక్టోబర్ 17 (జనంసాక్షి)

బీసీల 42 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా నేడు బిసి ఐకాస చేపట్టిన రాష్ట్ర బందును విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ సుధాకర్ రెడ్డి, కట్ల నరసింహులు ఓ ప్రకటనలు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన జనాభా దామాషా ప్రకారంరిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి ల 42 శాతం బిల్లుపై పార్లమెంట్లో చర్చించి చట్టబద్ధత కల్పించాలని కోరారు. బీసీ జనాభా పై మొసలి కన్నీరు కార్స్ కున్న పార్టీలకు వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం బీసీ ప్రజలే చెప్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## బీసీ సంఘాల బంద్‌కు సేవాలాల్ సేన మద్దతు

మేళ్లచెరువు (జనంసాక్షి)



బీసీ సంఘాలు ఐక్యంగా ఇచ్చిన రాష్ట్ర బంద్ కు (ఈ నెల 18)మద్దతు ఇస్తున్నట్లు సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ రవీందర్ నాయక్ ప్రకటించారు. బీసీ వర్గాలకు 42శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించకపోవడానికి నిరసనగా జీఓ నంబర్ 9 ఆర్డినెన్స్ పై హై కోర్ట్ స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ బంద్ కు మద్దతిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కాగా సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఈ మద్దతు ప్రకటించినట్లు ఆయన తెలిపారు.

## ఎస్.సి.జె గవ్వాయిపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి..

కనగల్, అక్టోబర్ 17 (జనంసాక్షి)

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవ్వాయిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కనగల్ తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు అనంతరం తాసిల్దార్ పద్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ప్రెసిడెంట్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు కందుల మోహన్ మాదిగ, మహాజన సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఆదిమల్ల సైదులు మల్లెపల్లి రాంబాబు, కురుపాటి కమలమ్మ, తలారి రాములు, కొండ నరేష్, కొమ్ము యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు జడ్జి పై దాడి చేయడం న్యాయ వ్యవస్థ పై దాడి చేయడమే

**ఎమ్మార్పీఎస్,బీసీ హక్కుల సాధన సమితి..**

నేరేడుచర్ల (జనంసాక్షి ):



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ అన్నారు.నేరేడుచర్లలో తహసీల్దారు కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ , బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా ఉద్దేశించి వారు మాట్లాడుతూ,సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ పై దాడి చేయడమేనని, మన దేశ ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని,మన రాజ్యాంగం పై దాడి చేయడమేనని మన లౌకిక వ్యవస్థ పై దాడి చేయడమేనని ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డ ఆర్ఎస్ఎస్ కార్యకర్త కిషోర్ రాకేష్ పై తీవ్ర చర్యలు తీసుకోవాలని, ఆయన డిమాండ్ చేశారు.సనాతన ధర్మం పట్ల జస్టిస్ గవాయి తన అభిప్రాయాన్ని తెలియజేశాడని అది అతనికున్న వాక్ స్వాతంత్రంలో భాగమని గుర్తించకుండా సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడారు అనే వంకతో న్యాయమూర్తి పైన కాలి బూటుతో దాడి చేయడాన్ని దేశ హేయమైన చర్య అని, ఏదైనా తప్పు మాట్లాడితే న్యాయపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప భౌతిక దాడులకు దిగటం అది కోర్టు హాల్లోనే సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తి పైన దాడి చేయడం సమంజసం కాదని ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యడవల్లి చంద్రయ్య, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఇంజమూరి శంకర్,బత్తిని శ్రీనివాస్ గౌడ్, చందమళ్ల గోపి, అపరారావు వెంకన్న,సాయి, లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.



## ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ అభినందనీయం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):

అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ ఎంట్రన్స్ కు సంబంధించిన స్టడీ మెటీరియల్ పంపిణి అభినందనీయమని సెక్టోరియల్ ఆఫీసర్ శ్రవణ కుమార్ అన్నారు. మెంటల్ ఎబిలిటీలో వెర్బల్, నాన్ వెర్బల్ సంబంధించిన నెంబర్ సిరీస్ ఆల్ఫాబెట్ సిరీస్, వర్డ్ ఎనాలజీ, క్లాసిఫికేషన్, కోడింగ్ డీకోడింగ్, బ్లడ్ రిలేషన్, మిస్సింగ్ క్యారెక్టర్, మ్యాథమెటికల్ ఆపరేషన్, ఇన్ కంప్లీట్ ఫిగర్, కటింగ్ ఫిగర్, డాట్ సిట్యుయేషన్, పేపర్ ఫోల్డింగ్, మిర్రర్ ఇమేజెస్, వాటర్ ఇమేజెస్ మొదలగు అం శాలు ఉంటాయని తెలిపారు.ఈ ఎంట్రన్స్ టెస్ట్ లో మెంటల్ ఎబిలిటీ కి సంబంధించి 90 ప్రశ్నలు సబ్జెక్టుకు సంబంధించి 90 ప్రశ్నలు వస్తాయని తెలిపారు.ఎన్ఎంఎంఎస్ దరఖాస్తుకు ఈ నెల 18వ తేదీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ రాంబాబు, అక్షర ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే రాష్ట్ర బంద్ కు ఎంజీయూ టీపీడీఎంఏ మద్దతు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):

నేడు బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తీకుళ్ళ శ్రీనివాసరెడ్డి, సిహెచ్.సత్యం గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు మద్దతు తెలుపుతూ నేడు ఎంజీయూ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ శ్రీ కాళిక మాత నూతన విగ్రహ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

పి.ఏ.పల్లి,అక్టోబర్ 17(జనంసాక్షి)

పి.ఏ.పల్లి మండలం అజ్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలో నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్ ప్రాంతంలో నూతనంగా కొలువు తీరిన శ్రీ శ్రీ కాళికామాత నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బిఆర్ఎస్ దేవరకొండ నియోజక వర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని,భారతదేశ సౌభ్రాతృత్వాలతో,సుఖ సంతోషాలతో, పాడిపంటలతో,మరింత అభివృద్ధి చెందాలని వారు ప్రార్థించారు.ఈ కార్యక్రమం లో అజ్మాపురం మాజీ సర్పంచ్ ఇరగదిండ్ల రామ కృష్ణ, గ్రామ శాఖ అధ్యకులు గోవర్ధన్,యాదవ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, మల్లాపురం మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,మాజీ



సర్పంచ్ అమ్రు,శ్రీను, మోహన్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాస రచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం




**దేవరకొండ, అక్టోబర్ 17(జనం సాక్షి) మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఏ) దేవరకొండలో** శ్రీ సత్య సాయి సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో కళాశాల నుండి ప్రథమ బహుమతి జి జానకి, ద్వితీయ బహుమతి కే శిరీష, తృతీయ బహుమతి జి జాహ్నవి బహుమతులు గెలుపొందారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావతి రవి చేతుల మీదుగా సర్టిఫికెట్స్, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ ట్రస్ట్ తరపున సత్యనారాయణ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి లింగమయ్య తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బైపాస్ వెంట ఉన్న రహదారులను వెడల్పు చేయాలి : వై విక్రమ్

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ కు అనుకోని వున్న ప్రధానమైన రహదారులు అన్ని వెంటనే వెడల్పు చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ మేనేజర్ శ్రీనువాసురావు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ బైపాస్ రోడ్ నూతన బస్టాండ్ దగ్గరలో చౌదరి హోటల్ పక్కనే ఉన్న ప్రధాన రహదారి చాలా ఇరుకుగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు బాగా పెరిగాయి అని తెలిపారు. వున్న రహదారి పూర్తిగా డౌన్ వుండటంతో చిన్న వర్షం పడినా రహదారి మునుగుతుంది అని, వర్షం వెలిసిన వెంటనే ఈ రహదారి పూర్తిగా బురదమయం అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. బైపాస్ రోడ్ వెంట ఉన్న పలు



రహదారులు అన్ని 30 సంవత్సరాల క్రితం ఏర్పడిన వేసిన రహదారులు అని నేడు ఇళ్లు అన్ని కట్టడంతో రహదారులు అన్ని డౌన్ అయి చిన్న వర్షంతో రోడ్లు మునిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు. వెంటనే తగిన నిధులు కేటాయించి రోడ్లు హైట్ లేపి రహదారులను విస్తరణ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో S నవీన్ రెడ్డి, షేక్ ఇమామ్, తమ్మినేని ఇంద్రయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై బీజేపీ కపట రాజకీయాలు

- అఖిలపక్షం నిర్వహించి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలి..
- సీపీఎం ఆఫీస్ నుండి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ప్రదర్శన...
- సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




**ఖమ్మం, (జనంసాక్షి) :**
బీసీ రిజర్వేషన్ల అంశంపై బీజేపీ కపటరాజకీయాలు చేస్తూ, బీసీలను మోసం చేస్తున్నదని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం ఎన్ఎస్పి క్యాంపులోని సీపీఎం ఆఫీస్ నుండి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వై విక్రమ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును, ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటూ ఇంకోవైపు రాష్ట్రంలో ఈనెల 18న బీసీ జేఏసీ రాష్ట్ర బంద్‌కు బీజేపీ మద్దతు ఇస్తోందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో బీసీ సంఘాలు, అభ్యుదయవాదులు, ప్రజాతంత్ర వాదులు భాగస్వాములు కావాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రంపై పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అఖిలపక్షం సహకారంతో ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించాలని కోరారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ బండి రమేష్, సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్,బండారు రమేష్, తుమ్మ విష్ణువర్ధన్, పిన్నింటి రమ్య, ఎంఏ జబ్బర్, షేక్ మీరా సాహెబ్, ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతి రావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనువాసురావు, SK నాగులు మీరా, బత్తిని ఉపేందర్, నగర కార్పొరేటర్లు ఎర్ర గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు 42 శాతం వెంటనే అమలు పరచాలి

**మధిర, అక్టోబర్ 17 (జనంసాక్షి):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అడ్డుగా ఉన్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు విమర్శించారు. శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మధిర వైయస్సార్ చౌరస్తా నందు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ బిసి, జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18న రాష్ట్ర బందును జయప్రదం చేయాలని, బీసీ బిల్లుపై కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన డిమాండ్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు,పట్టణ, మండల కార్యదర్శిలు పడకండి మురళి, మందా సైదులు, అనుమోలు భాస్కరరావు, మల్లారం మాజీ సర్పంచ్ ఉపేందర్ రావు, నాయుడు శ్రీరాములు,రామ కిషోర్, ఎర్రిపోయిన రాము, షేక్ సుకూర్, షేక్ జానీ, శివయ్య, వెంకట నరసయ్య, పట్టణ మండల కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణ సాగర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ..




**బూర్గంపహాడ్ అక్టోబర్ 17 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల కృష్ణ సాగర్ నుండి 9 మంది విద్యార్థులు అంతర్ జిల్లా క్రీడలలో అత్యద్భుతమైన ప్రతిభ కనబరిచి ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారని కృష్ణ సాగర్ కళాశాల ప్రిన్సిపాల్ మెండెం దేవదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మా కళాశాల విద్యార్థులు వాలీబాల్, హాకీ, హ్యాండ్ బాల్, టేబుల్ టెన్నిస్ లలో అత్యంత ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక అవ్వడం మా కళాశాలకు, తెలంగాణ గురుకులాల విద్యాసంస్థకు భవిష్యత్తులో మంచి పేరు తప్పకుండా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మా కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక అవ్వడం వెనుక జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్ సి ఓ ల చొరవతో కళాశాలకు నాణ్యమైన క్రీడా వస్తువులు, ఆట సామాగ్రి సమకూర్చడం వల్లనే మా కళాశాలలో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది సహకారంతోనే కష్టపడి అత్యున్నత ప్రతిభ కనబరచడం జరిగిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇదేవిధంగా క్రీడలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## దీపావళి కాంతులలో విరాజిల్లిన త్రివేణి

**ఖమ్మం, (జనంసాక్షి) :**
దీపావళి పండుగను పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా త్రివేణి ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు దీపాలు తయారు చేయడం లో పోటీలను నిర్వహించారు. అనేకమంది తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల వస్తువులతో రంగురంగుల దీపాలను తయారుచేసి వాటిని వెలిగించి వెలుగులను పంచారు దీపావళి పండుగ సందర్భంగా పాఠశాల ప్రాంగణమంతా దీపాల వెలుగుతో నిండిపోయింది. విద్యార్థిని విద్యార్థులు దీపావళి పండుగ సందర్భంగా టపాకాయలు కాల్చి ఆనందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ దీపావళి పండుగ మానవజాతి అజ్ఞానం లోంచి జ్ఞానం వైపు పయనించడానికి చిహ్నమని చెడుపై మంచి యొక్క విజయానికి గుర్తు అని అభివర్ణించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దీపం అంటే చీకటిని పార్వతి వెలుగుని నింపే ఒక సాధనమని దీపాల వెలుగులో విద్యార్థులు తమ తమ జీవితాలను చక్కదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# నేటి బీసీ సంఘాల బంద్‌ను విజయవంతం చేయాలి

- బీసీలనుదగాచేస్తున్నప్రభుత్వాలనుగద్దెదించాల్సిందే
- బిసి జాయింట్ యాక్షన్ కమిటీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పుట్ట వెంకన్నగౌడ్



**మాడ్గులపల్లి, అక్టోబర్ 17 (జనంసాక్షి):** బీసీలకు 43 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే బంద్ లో ప్రతి ఒక్కరూ పాల్గొనిబంద్ ను విజయవంతం చేయాలని,తెలంగాణ రాష్ట్రం లో బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వాలనుస్థానికసంస్థలఎన్నికలలోబుద్ధిచెప్పాలని, బిసి జాయింట్ యాక్షన్ కమిటీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పుట్ట వెంకన్న గౌడ్ అన్నారు. ఎన్నికల సందర్భంగా బీసీలపై మొసలి కన్నీరు కార్చి ఎన్నికల తర్వాత బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి అడ్డుపడుతున్న ప్రభుత్వాలను ఎక్కడికక్కడ నిలదీయాలని స్థానికసంస్థల ఎన్నికలలో బీసీలందరు ఏకతాటిపై ఉండి రిజర్వేషన్ కు ఆటంకం కలిగిస్తున్న ప్రభుత్వంలకుబుద్ధిచెప్పాలని ఆయన అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో బీసీ యాక్షన్ కమిటీ తో పాటు వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు యువజనవిద్యార్థిసంఘాలుబంద్ కు మద్దతుగా ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. శనివారం నిర్వహిస్తున్న బీసీ బంద్ లో సబ్బండ వర్గాలు పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.



## డిసిసి అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్న గోదాసు పృథ్వీరాజ్

**భువనగిరి, అక్టోబర్ 17 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఎంపికలో భాగంగా భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన అభిప్రాయ సేకరణలో తనకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగిన అభిప్రాయ సేకరణకు కు విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకులు శ్రీ సంజయ్ రౌత్ కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని విన్నవించినట్లు తెలిపారు. తాను ఎన్ఎస్ యు ఐ లో యువజన కాంగ్రెస్ లో మరియు పిసిసి కార్యదర్శిగా పనిచేయడం జరిగిందని డిసిసి అధ్యక్షుడిగా అవకాశమిస్తే పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# కుటమి ప్రభుత్వం కక్షపూరిత చర్యలు మానుకోవాలి

**ప్రతికలపై దాడులు రాజ్యాంగంపై దాడి చేసినట్లు దాడులను ముక్త కఠంతో కండించిన ప్రజా సంఘాల నాయకులు**





భువనగిరి, అక్టోబర్ 17(జనం సాక్షి) సాక్షి ఎడిటర్ ధనంజయరెడ్డి, మరో అరుగురు పాత్రికేయులపై క్రిమినల్ కేసులు బనాయించడాన్ని జర్నలిస్టు సంఘాలు సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్‌తో పాటు ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించాయి. సాక్షి ఎడిటర్, పాత్రికేయులపై పెట్టిన కేసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టరేట్ పరిపాలన అధికారి సిహెచ్. జగన్‌మోహన్‌ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశాయి. పలువురు నాయకులు మాట్లాడుతూ సాక్షి ఎడిటర్ ధనంజయరెడ్డి, మరో అరుగురు పాత్రికేయులపై కేసులు నమోదు చేయడాన్ని ఖండించారు. ఇది రాజకీయ కక్షసాధింపుల్లో భాగమేనని తాము భావిస్తున్నామన్నారు. రాజ్యాంగం భారతీయులకు పవిత్రమైనదన్నారు. దానికి ఏ వ్యవస్థలు అతీతంగా కాదన్నారు. జర్నలిజంలో వార్త రాయడం విలేకరి ప్రాథమిక ధర్మమని, విలేకరి వార్త రాస్తే ఎడిటర్ పై కేసు నమోదు చేయడం సరికాదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం, కక్షసాధింపుల కోసమో ఇలాంటీ చర్యలు చేపడుతున్ననట్లు తెలిపారు. కుటుంబ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం లేదన్న సందేశం సమాజంలోకి వెళుతోందన్నారు. ఇది మంచి పద్దతి కాదన్నారు. ప్రభుత్వాలు శాశ్వతంగా కాదని, ఐదేళ్లు మారుతూ ఉంటాయన్నారు. టీయూడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ యంబ నర్సింహులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రైతు సమన్వయ కమిటీ జిల్లా మాజీ కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్లు ఎనబొయిన అంజనేయులు, పెంట నర్సింహా, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు ఏశాల అశోక్, చేతి వత్తుల పనిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు బొలగాని జయరాములు గౌడ్, ఎంబీసీ సంఘం జిల్లా అధ్యక్షులు జంపాల నాగచందర్, వివిధ పార్టీల, జర్నలీస్టు సంఘాల నాయకులు కొండమడుగు నర్సింహా, మెరుగు చెన్నయ్య, రాయిగిరి మల్లేశం, గడ్డమిది చంద్రం, నరేష్, బి. నరేందర్, మాటూరి బాలరాజు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బట్టుపల్లి అనురాధ, ఏవి కిరణ్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, సుర్పంగ స్వామి, దయ్యాల నర్సింహా, గడ్డం వెంకటేశం, వనం రాజు, తండ జహంగీర్, ఇండ్ల మచ్చేందర్, పుట్ట హనుమంతు, దంగు నరేందర్, బుక్కాల నరేష్, ఆరుట్ల కిషోర్ కుమార్, బద్ద అమర్‌నాథ్, మహ్మద్ సుజావుద్దీన్, బలరాం, ఐతరాజు రాములు, గాలయ్య,, గాజుల అంజయ్య, నెలికంటి రాములు, పడమటి దామోదర్ రెడ్డి, గన్నెబోయిన నరసింహ, సత్యనారాయణ, విద్యార్థి నాయకులు వంగాల మల్లేష్ గౌడ్, ఎగ్గిడి కృష్ణ, వివిధ మండలాలకు చెందిన సాక్షి రిపోర్టర్లు మాటూరి వెంకటేశ్వర్లు, కళ్లెం సంపత్, అలీ షరీప్, ఎ. భూపాల్, వి. జహంగీర్, మల్లారెడ్డి, ఎస్ రమేష్, బాలకిషన్, చంద్రశేఖర్‌గౌడ్, జనాకిరాం, బాలకృష్ణ, ఉపేందర్, శ్రీధర్, జమాలుద్దీన్, రవికుమార్, పాండు రంగం, భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రినిటీ హైస్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలు



**చౌటుప్పల్ అక్టోబర్ 17 (జనంసాక్షి)** మున్సిపాలిటీ పరిధిలోని త్రినిటీ స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయులు,చిన్నారులు దీపాలు వెలిగించారు.అనంతరం విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్చి, టపాసులు పేల్చి, చిచ్చుబుడ్లు వెలిగించారు. నరకాసురుని చిత్రపటాన్ని దహనం చేశారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ,చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో త్రినిటీ స్కూల్ చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ఉపాధ్యాయులు లోవ కుమారి, అనూష, పూజా రెడ్డి,సుమలత, స్వరూప,భార్గవి,చందన,జ్యోతి, శిరీష, అనసూయ, హారిక,సింధు, లావణ్య,సంతోష రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చకుంటే ఉద్యమం తప్పదు



**చౌటుప్పల్ అక్టోబర్ 17(జనం సాక్షి )** రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణ విషయంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ చౌటుప్పల్, నారాయణపూర్, ఘట్టుపల్, వలిగొండ, భువనగిరి, గజ్వేల్, సంగారెడ్డి ప్రాంతాలకు చెందిన భూ నిర్వాసిత రైతులు శుక్రవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావులను కలిశారు. అలైన్‌మెంట్ మార్పుపై ఎన్నికల్లో హామీ ఇచ్చి గెలిచిన తర్వాత కాంగ్రెస్ నాయకులు ముఖం చాటేశారని ఆరోపిస్తూ, తమకు న్యాయం జరిగేలా అఖిలపక్ష పోరాటానికి నాయకత్వం వహించాలని వారు కోరారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు రాత్రిపూట రైతుల అంగీకారం లేకుండా డ్రోన్ల ద్వారా భూసేకరణ కార్యక్రమాన్ని అక్రమంగా నిర్వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం 96% భూసేకరణ పూర్తయిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుత ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ ఓఆర్ఆర్ నుండి కొన్ని ప్రాంతాల్లో 28 కిలోమీటర్లు, మరికొన్ని ప్రాంతాల్లో 40 నుంచి 45 కిలోమీటర్ల వరకు వంకర టింకరగా తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. చౌటుప్పల్ వద్ద ఓఆర్ఆర్ నుండి 40 కి.మీ. దూరంలో తీసుకోవాల్సిన రోడ్డును కేవలం 28 కి.మీ. దూరంలో తీసుకోవడం వెనుక కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, కమీషన్లే కారణమని దుయ్యబట్టారు. ఈ కారణంగా వేలాది మంది రైతులు తమ విలువైన, పచ్చటి పండే పొలాలను కోల్పోతున్నారని, చౌటుప్పల్, భువనగిరి, సంగారెడ్డి మున్సిపాలిటీలు, హెచ్ఎండీఏ ప్రాంతాలు విభజించబడుతున్నాయని వాపోయారు. కాంగ్రెస్ నాయకులైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి సమక్షంలో ప్రియాంక గాంధీ గారి చేత అలైన్‌మెంట్ను 28 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల వరకు మార్పిస్తామని హామీ ఇప్పించారని, అయితే గెలిచిన తర్వాత ముఖం చాటేస్తున్నారని భూ నిర్వాసితులు విమర్శించారు.ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఓఆర్ఆర్ నుండి సమాంతరంగా 40 కిలోమీటర్ల పైభాగమునకు వచ్చేలా పారదర్శకంగా మార్పు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ సమస్యపై రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం అఖిలపక్షంగా ఏర్పడి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధానమంత్రి, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి త్రిపుల్ ఆర్ బాధిత రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.బహిరంగ మార్కెట్ ధరపై మూడు రెట్లు అధికంగా నష్టపరిహారం చెల్లించాలి. ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. కోల్పోయిన ప్రతి ఎకరానికి 2,000 గజాల ప్లాటు హెచ్ఎండీఏ పరిధిలో కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులైన చింతల దామోదర్ రెడ్డి, నడికుడి అంజయ్య, గుజ్జుల సురేందర్ రెడ్డి, పల్లె శేఖర్ రెడ్డి, జాల వెంకటేష్ యాదవ్, జాల శ్రీశైలం యాదవ్, సందగల మల్లేష్ గౌడ్, నాగవల్లి దశరథ గౌడ్, నెల్లికండి నాగార్జున యాదవ్, గాజుల భగత్, రావికంటి శ్రీనివాస్, బద్రీద్దున్, తాటికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకుతో కలిగే అనర్ధాలపై విద్యార్థులకు అవగాహన






**రామన్నపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):** పొగాకు వినియోగంతో కలిగే అనర్ధాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని ఆరోగ్య బోధకుడు గోపాల్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మునిపంపుల ఆధ్వర్యంలో పొగాకు రహిత యువత కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య బోధకుడు గోపాల్ మాట్లాడుతూ.. సిగరెట్లు, బీడీలు, గుట్కా, జర్దా, పాన్ మసాలా, హుక్కా వంటి రూపాల్లో పొగాకు వాడకం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, హృదయ సంబంధిత వ్యాధులు సంభవించే ప్రమాదం ఉన్నదని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ముగ్గురికి బహుమతులు ప్రధానం చేశారు. తదనంతరం విద్యార్థులచే పొగాకు రహిత యువత నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎం లు గౌసియా, స్వరూప, ఆశా కార్యకర్త లక్ష్మీ పాల్గొన్నారు.

## బీసీ బంద్ కు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాకేష్ కుమార్ మాదిగ**



**చింతలపాలెం (జనంసాక్షి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18 వ తేదీన బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు చింతలపాలెం మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాకేష్ కుమార్ మాదిగ తెలిపారు.

## పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్**



**దేవరకొండ, అక్టోబర్ 17(జనంసాక్షి)** పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం దేవరకొండ రెవెన్యూ పరిధిలో ఉన్న పత్తి పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం దేవరకొండ సహాయ వ్యవసాయక సంచాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తి రైతు తాను పండించిన పంట వివరాలను కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలని,ఈ యాప్‌ను ప్లే స్టోర్ నుండి ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, ఎలా పంట వివరాలు నమోదు చేయాలో స్వయంగా రైతులకు చూపించారు. రైతులే స్వయంగా సిసిఐకి తమ పత్తి పంటను అమ్మి మద్దతు ధర పొందవచ్చు అని తెలిపారు. ఒకవేళ సరైన మొబైల్ నెంబర్ లేకపోతే ఏఈఓను సంప్రదించి సరైన నంబర్‌ను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రవికుమార్, ఏఈఓలు అభిలాష్, బాలాజీ, నీలిమ పాల్గొన్నారు.

# 18 న బిసిల తెలంగాణ బందును జయప్రదం చేయండి

**బీసీ యువజన సంఘం మునుగోడు నియోజవర్గ అధ్యక్షులు వీరమళ్ళకార్తీక్ గౌడ్..**



**సంస్థాన్‌నారాయణపురంఅక్టోబర్17(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో, బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ సమన్వయంతో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం అక్టోబర్ 18, 2025న జరగబోయే "తెలంగాణ బంద్" కు మద్దతుగా నారాయణపూర్ మండలంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లెపల్లి లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. సమావేశంలో వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, వ్యాపార సంఘాల నాయకులు, కుల సంఘాల అధ్యక్షులు, మరియు పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని, బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ "బీసీలకు హక్కైన 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సమాజం ఐక్యంగా కృషి చేయాలి. ఈ ఉద్యమం బీసీల న్యాయ హక్కుల సాధన కోసం ప్రారంభమైన సామూహిక ప్రయత్నం" అని పేర్కొన్నారు. బీసీ జేఏసీ ప్రతినిధులు తెలిపారు ఈ కార్యక్రమం ఎటువంటి రాజకీయ వ్యతిరేకతతో సంబంధం లేని ప్రజా హక్కుల ఉద్యమం. అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని రాజకీయ శక్తులు బీసీల హక్కుల సాధనలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. అక్టోబర్ 18న జరిగే తెలంగాణ బంద్‌ను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో విజయవంతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బచ్చనగొని గాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, కుమ్మరి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అంజన్న గారు, సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ యాదవ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్ కాటేపల్లి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు దూసరి వెంకటేష్,టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, గౌడ సంఘం అధ్యక్షులు బద్దం యాదయ్య, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రత్తుపల్లి యాదయ్య ,సొసైటీ అధ్యక్షులు వీరమల్ల యాదయ్య , గీత పనివారి సంఘం జిల్లా సెక్రెటరీ పందుల యాదగిరి ,పద్మశాలి సంఘం అధ్యక్షులు సురపల్లి జనార్ధన్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సికిలమెట్ల ప్రభాకర్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయికుమార్ ,బీసీ సంక్షేమ సంఘం నాయకులు బైకాని నరేందర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దొంతగొని అమరేందర్ ,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండల సుబ్బారావు, రజక సహకార సంఘం జిల్లా కార్యదర్శి రాచకొండ రమేష్ , కుమ్మరి సంఘం కో చైర్మన్ సైదులు, బీసీ సంక్షేమ మహిళా సంఘం అధ్యక్షురాలు చెరక సత్తమ్మ,బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఉప్పరగొని రాజు, ఏఐవైఎఫ్ మండల కో కన్వీనర్ శనిగల నరేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీను వెలిజాల, బిసి యువజన సంఘం నియోజకవర్గ నాయకుడు శ్రీకాంత్ సుర్వి, బిక్షపతి, నాగరాజు యాదవ్,నవీన్ , యశ్వంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఐరన్ షాప్ పెట్టుకోవడానికి స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన మజీద్ బాబా

**భువనగిరి, అక్టోబర్ 17(జనంసాక్షి)** క్రిస్టల్ టౌన్ షిప్ వెంచర్ లో సత్యనారాయణ అనే హన్మాపురంకు చెందిన నిరుపేద రజకునికి ఉచితంగా ఐరన్ షాప్ పెట్టుకోవడానికి స్థలాన్ని ఉచితంగా అందించాలని మంచి దృక్పథం తో క్రిస్టల్ టౌన్ షిప్ చైర్మన్ మజీద్ బాబా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మజీద్ బాబా మాట్లాడుతూ మనకు భగవంతుడు ఇచ్చిన దాంట్లో పేదలకు ప్రతిఒక్కరూ సహాయం చేయాలని సేవా సద్గుణము కలిగి ఉండాలని కులాలకు మతాలకు అతీతంగా సహాయం చేసే అవకాశం ఉన్న వారు ఆలోచించి పేదలకు సహాయం చేయాలని అన్నారు. మున్ముందు కూడా మా సంస్థ ద్వారా నిరుపేదలకు సహాయం అందిస్తామని మరియు క్రిస్టల్ టౌన్ షిప్ వెంచర్ లో ఉన్న ప్రతి కుటుంబానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి అందుబాటులో ఉంటూ కష్టమర్ల సేవ చేయుటకు ముందుంటామని అన్నారు.

## ప్రత్యేక పశువైద్య శిబిరాలలో గాలికుంటువ్యాధినివారణ టీకాలు

**పశుసంవర్ధకశాఖ ఏడి మల్లికార్జున్**



**మాడ్గులపల్లి అక్టోబర్ 17 (జనంసాక్షి):** మండలంలోని కొత్తగూడెం గ్రామంలో మండల పశు వైద్యాధికారి డా. రుద్రాక్షి వినయ్ కుమార్ ఆధ్వర్యంలోశుక్రవారం ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లాపశువైద్య, పశు సంవర్ధకశాఖ ఎడి డా. మల్లి కార్జున్ పాల్గొని పాడి రైతులకు సూచనలు చేశారు ప్రత్యేక పశువైద్య శిబిరంలోగ్రామంలోని120పశువు లకుగాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. పశుపోషకులు పాడిరైతులు అధిక సంఖ్యలోపాల్గొనిపశువైద్యశిబిరాన్నివిజయవంతం చేయడం పట్ల మండల పశువైద్యాధికారి రుద్రాక్ష వినయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో నవంబర్ 15 వరకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి పశువులకు గాలి కుంటునివారణటీకాలువేయనున్నట్టు పశుపోష కులు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండలపశు వైద్యాధికారితెలిపారు. ఈకార్యక్రమంలోపశువైద్యసిబ్బంది శ్రీలత, జయమ్మ, రాకేశ్ ,రైతులు కొండ జానయ్య,హరీష్ రెడ్డి,సింగం .పర్వతాలు ,లింగస్వామి, రమేశ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ నేడు జరిగే రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నేడు జరిగే బందును విజయవంతం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరిగే బందుకు పట్టణ వర్తక, వ్యాపార వర్గాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ధర్మార్జున్,డేవిడ్ కుమార్, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, చింతలపాటి చిన్న శ్రీరాములు, సత్య నారాయణ పిల్లే, తల్లమల్ల హసేన్, యాతాకుల రాజయ్య, ఎల్.భద్రయ్య, చెరుకుఏకలక్ష్మి,చల్లమల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## పోటీ పరీక్షలకు పోటీపడే విధంగా బోధన ఉండాలి

టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ, మధ్యాహ్న భోజనం ఎలా ఉందో పరిశీలించాలని పేర్కొన్నారు. పాఠశాలలో సబ్జెక్టు వారి టీచర్లు వారి యొక్క బోధనా సామర్థ్యం పెంచుకోవాలని, పాఠశాలలో సరిగా పాఠాలు చెప్పని ఉపాధ్యాయులను గుర్తించి వారికి నోటీసులు లేదా మెమోలు జారీ చేయాలని డిఈఓ, కోఆర్డినేటర్లు,ఎంఈఓలను ఆదేశించారు.డిఈఓ సహా, కోఆర్డినేటర్లు, ఎంఈఓ లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఇంకా టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ సరిగా లేని పాఠశాలల గుర్తించి నివేదిక ఇవ్వాలని కోరారు. డ్రింకింగ్ వాటర్ లేనిచోట మిషన్ భగీరథ కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. 9,10 వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ లెక్చరర్స్ తో మోటివేషన్ క్లాసులు నిర్వహించాలన్నారు.రాబోవు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఈఓ అశోక్, కో ఆర్డినేటర్లు శ్రావణ్, జనార్ధన్, రాంబాబు, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత

**మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి**

ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా రోగాలు రాకుండా జాగ్రత్త పడవచ్చన్నారు.మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి వార్డులోని జివిపి ప్రాంతాన్ని శుభ్రపరిచారు.వీధుల పక్కన పెరిగిన కలుపు మొక్కలను తొలగించి, డ్రైనేజీలో టెమోఫోస్ మందు పిచికారీ చేయడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టే చర్యలు చేపట్టారు.పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి మూలమని, ప్రతి పౌరుడు వారంలో కనీసం ఒక గంట సమయాన్ని శ్రమదానానికి కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివప్రసాద్ , టిఎంసి శ్వేత,గంపల స్వాతి , పారిశుద్ధ్య కార్మికులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఆచార్యులగూడెం రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**చిలుకూరు,అక్టోబర్ 17(జనంసాక్షి):**



మండలంలోని ఆచార్యులగూడెం గ్రామంలో రజకులందరూ గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి నూతన రజక సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పారేల్లి సోమశేఖర్ మాట్లాడుతూ రజకులందరూ ఐక్యంగా ముందుకు సాగుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ ఆశయాలని సాధించాలన్నారు. అధ్యక్షులుగా పారెల్లి సోమశేఖర్, ఉపాధ్యక్షులుగా పారెల్లి రాంబాబు, కార్యదర్శిగా పారేల్లి వెంకన్న,సహాయ కార్యదర్శిగా పారెల్లి సీతారాములు, కోశాధికారిగా పారేల్లి పెద్ద చంద్రయ్య,గౌరవ సలహాదారులుగా పారెల్లి ఎల్లయ్య,అలవాల మాదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రజక సంఘం పెద్దలు, పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ అమలుపై బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

**మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్**



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 17 (జనంసాక్షి):** రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుపరచని నేపథ్యంలో, అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ కులాలన్నీ ఐక్యంగా ముందుకు రావాలని భూదాన్ పోచంపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ, బీసీ సంఘం నాయకుడు పాక వెంకటేశ్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ సమాజం రాష్ట్ర అభివృద్ధికి అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోందని, అయినప్పటికీ వారికి సరైన న్యాయం జరుగడం లేదని అన్నారు. ఎన్నో దశాబ్దాలుగా బీసీ కులాలు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో వెనుకబడ్డాయని, ప్రభుత్వం తక్షణమే 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వాయిదా వేస్తూ బీసీ వర్గాలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో బీసీ బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా తమ హక్కుల కోసం ఐక్యతను చాటాలని పాక వెంకటేశ్ యాదవ్ పిలుపునిచ్చారు. అలాగే బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళా ప్రతినిధులు అందరూ బంద్‌లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. తమ హక్కుల సాధనలో ఇది ఒక చారిత్రాత్మక దశ అవుతుందని, బీసీ వర్గాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.



## సుప్రీంకోర్టు సిజే గవాయి పై దాడిని ఖండిస్తూ నిరసన

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 17 (జనం సాక్షి):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ, ఎంఆర్పిఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిజే గవాయి పై దాడి చేసిన దుండగుడిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల లింగస్వామి, బిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్ల లక్ష్మణ్, పెద్దల చక్రపాణి, శ్రీ రేణుక ఎల్లమ్మ కమిటీ అధ్యక్షులు చెరుకు నరసింహ, రజక సంఘం అధ్యక్షులు ఐతరాజు బిక్షపతి, కొమ్ము లక్ష్మణ్, దయాకర్, వడ్డేపల్లి యాదగిరిగుట్ట బిక్షపతి, సిరిపంగి గంగయ్య, పోతగల మల్లయ్య, పోతగల యాదగిరి, సుందర సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసిఅరెస్ట్ చేయాలి

**ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు పుట్టలసందీప్ మాదిగ**

**వేములపల్లి అక్టోబర్ 17 (జనంసాక్షి) :** భారతఅత్యున్నతన్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్,గవాయిపైదాడిచేసినవ్యక్తి పై కేసు నమోదు చేసివెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు పుట్టల సందీప్ మాదిగ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టుచేయాలన్నారు. దాడివెనుక దాగివున్న శక్తులనుగుర్తించి శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తుచేయాలని, అందుకోసం సుప్రీంకోర్టు లో ప్రజాస్వామిక వాదులుగాగుర్తించబడ్డ సీనియర్, జడ్జీల తోవిచారణ చేయించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఇరుగు యుల్లయ్య, మండల నాయకులు వల్లపుదాసు నాగయ్య, పెదమం ప్రసాద్ , పగడాల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సి.జె.ఐ గవాయ్ పై దాడి చేసిన నిందితుని శిక్షించాలంటూ

**దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన**



**మిర్యాలగూడ, అక్టోబర్ 17,( జనం సాక్షి)** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై దాడి చేసిన నిందితుడు రాకేష్ కిషోర్ పై కఠిన చర్యలు చేపట్టాలంటూ శుక్రవారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయం ఎదుట దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చేపట్టిన ఈ కార్యక్రమం లో జాతీయ కోర్ కమిటీ సభ్యుడు ధైదసత్యం, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల రమేష్ లు మాట్లాడుతూ అనాగరికంగా చేసిన ఈ దాడి ప్రజాస్వామ్యక స్ఫూర్తి, రాజ్యాంగంపై జరిగిన దాడిగానే పరిగణిస్తున్నామన్నారు. దళితుడైన బిఆర్ గవాయ్ సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ కావటం జీర్ణించుకోలేని కొన్ని ఆధిపత్య శక్తులు దాడికి పాల్పడటం శోచనీయమన్నారు. ఈ సంఘటనపై ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జిలతో దర్యాప్తు జరిపించాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన మెమోరండాన్ని తహసిల్దార్ సురేష్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు పెరుమాళ్ళ కుమారి, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకుడు అహ్మద్ ఖాన్, దళిత మోక్ష నాయకుడు తరంగి శ్యామ్, మాజీ కౌన్సిలర్ ధైద వెంకన్న, పి సురేందర్, నూకపంగ మోహన్, మంద శివ, చిలుముల కొండలు, అవి రెండ్ల సందీప్, ఉబ్బపల్లి రాజ్ కుమార్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆశ కార్యకర్త మృతి



**మిర్యాలగూడ, అక్టోబర్ 17,( జనంసాక్షి)** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న మచ్చ అరుణ జ్యోతి(45) గుండెపోటుకు గురై శుక్రవారంతెల్లవారుజామున మృతి చెందింది. గురువారం విధులు ముగించుకొని ఇంటికి వచ్చింది.తెల్లవారుజాము లో చాతిలో నొప్పి వస్తుందంటూ భర్త సైదులు కు చెప్పి ఇంట్లోకుప్ప కూలి పడిపోయి ఆకస్మాత్తుగా మృతి చెందింది. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు.

**కుటుంబాన్ని ఆదుకోవాలి – మల్లు గౌతమ్ రెడ్డి :**



గ్రామంలో ఆశా కార్యకర్తగా అంకిత భావంతో పనిచేస్తూ అకాల మరణం పొందిన అరుణ జ్యోతి పార్థివ దేహాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బ్రహ్మాచారి, సహచర ఆశా కార్యకర్తలు సందర్శించి నివాళులు ఘటించారు. ఆశా కార్యకర్తల కోసం ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పలుమార్లు కోరినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారన్నారు. పేదరికంలో ఉన్న ఆశా కార్యకర్త కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### గవర్నర్ అపాయింట్మెంట్ ఇచ్చి రద్దు చేయడాని నిరసిస్తూ,

# సిపిఎం నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసన

**మిర్యాలగూడ, అక్టోబర్ 17,(జనంసాక్షి)**

42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం గవర్నర్ ను కలిసేందుకు సిపిఎం బృందం ముందుగానే అపాయింట్మెంట్ కోరినప్పటికీ అపాయింట్మెంట్ ఇచ్చి చివరి నిమిషంలో రద్దు చేసుకున్న దానిని నిరసిస్తూ రాజ్ భవన్ ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం పట్ల ఖండిస్తూ శుక్రవారం మధ్యాహ్నం సిపిఎం ఆధ్వర్యంలో మిర్యాలగూడ లోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రిజర్వేషన్ విషయంపై గవర్నర్కు మెమోరండం ఇచ్చేందుకు అపార్మెంట్ కోరగా ఇవ్వకుండా గవర్నర్ నిరంకుశంగా వ్యవహరించారని ఆరోపించారు. శాంతియుతంగా రాజ్ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలను



అక్రమంగా అరెస్ట్ చేయడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి తమ సమస్యలు చెప్పుకునేందుకు గవర్నర్ అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలనుపట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న గవర్నర్ తీరును ప్రజలు ఖండించా లన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, అరుణ, ఊర్మిళ, పిల్లుట్ల సైదులు, గాయం వీరారెడ్డి, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, సూర్యం, రామకృష్ణ, చౌగాని వెంకన్న, వెంకటయ్య, శ్రీనివాస్, ఉన్నం వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## గో విజ్ఞాన పరీక్షలో సత్తా చాటిన కృష్ణవేణి విద్యార్థులు

**రామన్నపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):**

గో సేవా విభాగం ఆధ్వర్యంలో గురువారం భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి గో విజ్ఞాన పరీక్షలు 2025 లలో క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు వి. శరణ్ తేజ్ ( 8వ తరగతి) జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి, ఎస్.సింధు ( 9వ తరగతి) తృతీయ బహుమతి, కె గీతాంజలి, బి. ప్రణీత్ రెడ్డి కన్సోలేషన్ బహుమతులు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయి లో ఎంపికైన విద్యార్థులకు డి ఈ ఓ సత్యనారాయణ బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, మురళి, రషీద్, మల్లేష్, అలీం, ప్రవీణ్ , పూనం దాస్, ఉమారాణి, మహాలక్ష్మి, లావణ్య, లక్ష్మీదేవీ, వినోద, ఫరియా, కరుణ, శ్రావణి, విజయలక్ష్మి, మమత, చైతన్య, శైలజ , టి లావణ్య , మాధవి ,బి. మమత, కవిత, ఉమారాణి , అనూష, రేణుక, కళ్యాణి తదితరులు విద్యార్థులను అభినందించారు.

## లీడర్ అంటే ఖాద్దార్ బట్టలు కాదు..

### ప్రజాసేవే కర్తవ్యం అని నిరూపించిన వెన్నమనేని

### నిత్యం ప్రజా సేవలో వెన్నమనేని..

### ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధి

**మర్రిగూడ, అక్టోబర్17 (జనంసాక్షి)**

లీడర్ అంటే ఖాద్దార్ బట్టలు వేసుకునే నాయకుడు కాదు... ప్రజాసేవే కర్తవ్యం గా భావించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తీర్చాలని నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్రావు అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండలం లోని రాంరెడ్డి పల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి గ్రామంలో వ్యవసాయ పొలాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రోడ్డు మధ్యలో నీళ్లు నిలిచి పెద్ద మడుగు లాగా ఏర్పడి రైతులు పొలాలకు వెళ్లడానికి ఇబ్బందిగా మారాయి. రైతులు పండించిన పంటను గ్రామానికి తీసుకురావడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని రైతుల ద్వారా తెలుసుకున్న నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్రావు వెంటనే స్పందించి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో శుక్రవారం రాంరెడ్డి పల్లి నుండి తాందారుపల్లి డొంకదారి సుమారు రెండు కిలోమీటర్ల రోడ్డును మొరం పోయించి చదును చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చారు. ఆ దారి గుండా వెళ్లే రైతులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రవీందర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.






## బీసీ రిజర్వేషన్లపై బిజెపి ద్వంద వైఖరి సరికాదు

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

### రాజ్ భవన్ ముట్టడికి తరలకుండా సిపిఎం నాయకులు అక్రమ అరెస్ట్

రామన్నపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):

బీసీ రిజర్వేషన్లపై గవర్నర్ నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ రాజ్ భవన్ ముట్టడికి వెళ్లకుండా సిపిఎం నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు పార్లమెంట్లో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని రాజ్ భవన్ ముట్టడికి సిపిఎం పిలుపునిచ్చిన సందర్భంగా రామన్నపేట మండలంలో సిపిఎం నాయకులను స్థానిక పోలీసులు ఉదయం నాలుగు గంటలకు ఇంటి వద్ద సుమారుగా 15 మంది మండల నాయకత్వాన్ని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్భందిచడం జరిగింది. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ రిజర్వేషన్లు అమలులో ఆటంకాలకు కేంద్రంలో ఉన్న బిజెపి ఏ కారణమని గవర్నర్ చేత బిల్లు ఆమోదం కాకుండా ఆపుతుందని మరోవైపు బందులో పాల్గొంటున్నారని విమర్శించారు. బిజెపి ద్వంద వైఖరి సరికాదని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి పై యుద్ధం ప్రకటించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్త బందుకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని బందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు,నాగటి ఉపేందర్, భావనలపల్లి బాలరాజు, గాదె నరేందర్, మేడి గణేష్, వేముల సైదులు, మునికుంట్ల లేనిన్, శానకొండ వెంకటేశ్వర్లు, పల్లె సత్యం, కునూరు మల్లేశం, ఆముదం ఆంజనేయులు,శానకొండ రామచంద్రం, అంతటి నరసింహా, సత్తయ్య, సాగర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్‌కు అఖిలభారత యాదవ్ మహాసభ సంపూర్ణ మద్దతు’

### అఖిల భారత యాదవ మహాసభ గుర్రంపోడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దోటి గణేష్ యాదవ్

**గుర్రంపోడు: అక్టోబర్ 17, (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే బీసీ రిజర్వేషన్ పై హైకోర్టు నాలుగు వారాలపాటు వాయిదా వేయడం ఎంతో విచారకరం.ఇట్టి విషయంలో బిసిలకు ఎంతో బాధకరమైనా విషయం. ఎన్నో సంవత్సరాలుగా బీసీ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతూనే ఉంది.42 శాతం బీసీ రిజర్వేషన్ ఎంతో ఉపయోగపడుతుందని ఆశించాం.కానీ ఈ రాజకీయ పార్టీలు అడ్డు తగిలి అట్టి విషయాన్ని వెనక్కి లాగుతున్నారు.ఇట్టి విషయంలో బీసీలమందరం ఏకం కావాల్సిన అవసరం ఎంతో ఉంది.అన్ని పార్టీల సంబంధించిన బీసీలు ఏకం కావలసిన ఆవశ్యకత ఎంతో ఉంది.పార్టీలకతీతంగా, వర్గాలకు అతీతంగా, సంఘాలకు అతీతంగా మనమందరం ఏకమవుదాం.రాజ్యాధికార దిశలో మన అడుగులను వేద్దాం.ఏ పార్టీ వారైనా పార్టీలకతీతంగా ఈ యొక్క బీసీ రిజర్వేషన్ కి మద్దతు ఇస్తేనే వారి యొక్క మనుగడ సాగుతుంది.బీసీ రిజర్వేషన్ కై పోరాడుదాం.మనకు కావాల్సిన రిజర్వేషన్ ఫలాలను పొందుదాం.రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బందు ప్రకటించిన తెలంగాణ బీసీ సంఘం నాయకులు గుర్రంపోడు మండలం చౌరస్తాలో బందు చేయడం జరుగుతుంది. గుర్రంపోడు కేంద్రంలో బందును విజయవంతం చేయాలని కోరారు.

# ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రంలో నిర్వహించాలి

### వినతి పత్రం అందజేస్తున్న అంగన్వాడి టీచర్లు హెల్పర్లు సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు బొలిశెట్టి భాస్కరమ్మ.టీచర్లు..

**పెన్ పహాడ్ అక్టోబర్ 17 (జనంసాక్షి) :**

ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించా ని అంగన్వాడీల టీచర్స్ హెల్పర్స్ (సిఐటియు) సంఘం జిల్లా అధ్యక్షురాలు బొలిశెట్టి భాస్కర్ అమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం పెన్ పహాడ్ యం ఆర్ సి కార్యాలయంలో ఎం ఈ ఓ నకిరికంటి రవికి అంగన్వాడి టీచర్లు హెల్పర్లతో కలసి వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు విద్యాబోధన బాధ్యతలు అంగన్వాడి టీచర్లు హెల్పర్లకు ఇవ్వాలనివిద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని గాక అదనంగా అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు చెల్లించాలని ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్లో చదవడానికి అనుమతి ఇవ్వకూడదని ఐసిడిఎస్ కు సంబంధం లేని బిఎల్ఓ తదితర అదనపు బాధ్యతలను రద్దు చేయాలనిఅంగన్వాడీలో టీచర్స్ హెల్పర్స్ కాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎం ఈ ఓ రవి మాట్లాడుతూ ఈసమాచారాన్ని జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడి టీచర్లు హెల్పర్లు సంఘం అధ్యక్షురాలు సంగిరెడ్డి లక్ష్మి, స్వరూప రాణి, దుర్గమ్మ జయమ్మ,లక్ష్మీ, సరిత,పద్మజ, విజయ, ఊర్మిళ, తదితరులు పాల్గొన్నారు...

